305360

ఆంధ్ర పత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా రు. పై.	పోస్టు ద్వారా రు. పై.
1 నెలకు	9-40	10-00
3 నెలలకు	28-20	30-00
6 నెలలకు	56-40	60-00
12 నెలలకు	112-80	120-00

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
మంగళవారం
11-9-1979
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD/23
Licensed to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం : 66
సంచిక : 160
పుటలు : 6
వెల : 30 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

పండుగలకు కావలసిన ముఖ్యావసర సరుకుల సప్లయ్

ధరలతగ్గింపుకు కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:

ధరలను తగ్గించేందుకు, చక్కెర, వంట నూనెలు, వస్త్రాలు, ఆహారధాన్యాలు ముఖ్యంగా పండుగల తరుణంలో తగినంతగా లభ్యమయ్యేట్లు చూచేందుకు కేంద్ర మంత్రివర్గము నేడు చాలా చర్యలు తీసుకుంది.

ముఖ్యావసర సరుకుల చట్టం క్రింద చక్కెర ధరపై చట్టబద్ధమైన అదుపు లను విధించేందుకు, ఎక్సయిజు సుంకము తగ్గించడంద్వారా డీసెల్స్, కిరోసిన్ ధరలను లీటరుకు 7 పైసల మేరకు తగ్గించడానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ముఖ్యావసర సరుకుల చట్టం క్రింద నిర్ణయింపబడే చక్కెర ధరల వివరాలను వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రకటిస్తుంది.

ముఖ్యమంత్రుల సమావేశం

మంత్రివర్గ సమావేశం గంటసేపు జరిగింది. ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ అధ్యక్షత వహించారు. అంతకుముందు మంత్రులు రెండు గంటలసేపు ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు. ధరల పరిస్థితిని, ముఖ్యావసర సరుకులు అభ్యమవుతున్నాయా అనే పరిస్థితిని సమీక్షించి, అక్రమ నిల్వలను, బ్లాకు మార్కెటింగ్‌ను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు ఎంతవరకు అమలు జరుపుతున్నాయనే విషయాన్ని చర్చించేందుకు సాధ్యమైనంత త్వరలో ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేసేందుకు కూడా మంత్రివర్గం నిర్ణయించింది.

ధరల పెరుగుదలను అదుపులో పెట్టేందుకు యింతవరకు తీసుకున్న చర్యలు తృప్తికరమైన ఫలితాలు నివ్వలేదని మంత్రివర్గం అభిప్రాయపడిందని అధికార ప్రతినిధి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలు అక్రమ నిల్వదారులు, బ్లాక్‌మార్కెటీర్ల విషయంలో వుండవలసినంత కటినంగా వుండటం లేదని, తీసుకోవలసిన చర్యలు తీసుకోవడం లేదని మంత్రివర్గ సమావేశం భావించింది.

అక్రమ నిల్వదారులు, బ్లాక్‌మార్కెటీర్లపై ప్రస్తుత చట్టం క్రింద కటిన చర్య తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర మంత్రివర్గ సమావేశం కోరింది. రానున్న మాసాలలో ధరల పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ రావాలని కూడా సమావేశం భావించింది.

పూర్తి కాలం పనిచేసే ప్రతిపదికన ఒక సెక్రటరీ నాయకత్వాన, ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడానికి కూడా నిర్ణయించడం జరిగింది.

ధరలు పెరుగుతూనే వున్నాయి. ప్రజలకు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి.

ఈ-పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే చాలా చర్యలు తీసుకోవడం జరిగింది.

సరుకులవారీగా పరిస్థితిని మంత్రివర్గం సమీక్షించింది. ఫలితాలు ఇలా ఉన్నాయి :

చక్కెర

చక్కెర : టోకు వ్యాపారులకు, చిల్లర వ్యాపారులకు పునర్నిర్ణయించిన నిల్వల పరిమితులను కటినంగా అమలు జరిపేందుకు నిర్ణయించబడింది. చక్కెర ధరలు పెరగడానికి ప్రధానంగా వ్యాపారస్తులే కారణంకాదు. ఫాక్టరీవర్గ తీసుకునే ధరలే అసాధారణంగా పెరిగాయి. ఈ పెరుగుదల క్వింటాల్‌కు రు. 50 రు. 60 ల దాకా వుంది. ముఖ్యావసర సరుకుల చట్టం క్రింద, చక్కెర ధరలపై చట్టబద్ధమైన అదుపులు లేదా నిర్బంధాలను విధించేందుకు మంత్రివర్గము నిర్ణయించింది. చిల్లర ధరలు కిలో రు. 2—90 పైసలు, రు. 3ల మధ్య వుండేటట్లుగా ఫాక్టరీవర్గ తీసుకునే ధరలను వ్యవసాయ మంత్రిత్వశాఖ నిర్ణయిస్తుంది.

వంట నూనెలు

వంట నూనెలు: ప్రభుత్వ వాణిజ్య సంస్థ (ఎస్. టి. సి.) నుండి నిల్వలను తీసుకువెడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిదానంగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా వంట నూనెల పంపిణీని తగిన ఏర్పాట్లు చేయడంలో కూడా తాత్సారంగా వ్యవహరిస్తున్నాయి. గడుచిన ఈ విషయంలో, ముఖ్యంగా పండుగల తరుణంలో రాష్ట్ర ప్రభుత్వాలు చురుకుగా వ్యవహరించేట్లు చూడవలసిందిగా సంబంధిత సరకుల మంత్రిత్వ శాఖను ఆదేశించడం జరిగింది.

వనస్పతి విషయంలో ధర స్థిరంగా వుండేట్లు చూచేందుకు, వాణిజ్య పౌర సరఫరాల శాఖ ఉత్పత్తిదారులతో చర్చలు జరుపుతుంది. వనస్పతి ధరలను పెంచుతూ పోవడం సబబుగాలేదని మంత్రివర్గం అభిప్రాయపడింది.

కిరోసిన్, హెచ్. ఎస్. డి.

కిరోసిన్, హైస్పీడ్ డీసెల్ ఆయిల్ : వీటిపై లీటరుకు 7 పైసల చొప్పున ఎక్సయిజు సుంకం రేట్లు తగ్గిస్తూ ఆర్థికశాఖ జారీ చేసిన అసాధారణ గెజెట్ ప్రకటనను మంత్రివర్గము గమనించింది. మంత్రుల ఇష్టాగోష్ఠి చర్చల దృష్ట్యా ఆర్థికశాఖ సుంకాన్ని తగ్గించింది. కిరోసిన్, హెచ్.ఎస్.డి.ల విషయంలో సప్లయ్ పరిస్థితి మొత్తం మీద సంతృప్తికరంగానే వుందని, అయితే పరిస్థితిని నిదా కనిపెట్టివుండటం, ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వుండటం అవసరమని మంత్రివర్గము భావించింది.

ఆగస్టు 17 న కిరోసిన్, హెచ్.ఎస్.డి. లీటరు ధర 17 పైసలు, పెట్రోలు లీటరు ధర 32 పైసలు పెంచిన విషయం తెలిసిందే. అప్పట్లో కిరోసిన్, హెచ్.ఎస్.డి. మోటారు స్పిరిట్, వంట గ్యాసు (ఎల్.పి.జి) లపై గత మార్చిలో విధించిన అదనపు ఎక్సయిజు సుంకాలను ధరల పెరుగుదలగా పరిగణించేందుకు అనుమతించేందుకు కూడా నిర్ణయించి వున్నారు. ఈ సుంకాలవల్ల ఈ ఏడాదిలో మొత్తం రు. 280 కోట్లు రాబడి వస్తుందని అంచనా వేశారు.

గోధుమ, బియ్యం

గోధుమ, బియ్యం : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో భారత ఆహార సంస్థ వద్ద సమృద్ధిగా నిల్వలు వున్నాయి. వీటి ధరలు పెరగడానికి కారణమేలేదు. వివిధ యోగదారుల సప్లరకాల బియ్యం కొనసాగడానికి ప్రాధాన్యత చూపుతున్నందున కొన్ని చోట్ల ధరవరలుకొద్దిగా పెరుగుదల కనిపించింది. గోధుమ ఉత్పత్తులు, ముఖ్యంగా సూజి, మైదా, పండుగల తరుణంలో తగినంతగా సరఫరా అయ్యేట్లు చూచేందుకు శ్రద్ధ చూపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వ్యవసాయశాఖ మంత్రి ఈ సందర్భంగా మిల్లర్లతో చర్చలు జరుపుతారు.

ఉప్పు

ఇది లభ్యమయ్యే పరిస్థితిని, దీని ధరల పరిస్థితిని పరిశ్రమల శాఖ గమనిస్తుంది.

వస్త్రాలు

దోవతులు, చీరలవంటి సామాన్య రకాల వస్త్రాలను పెద్ద ఎత్తున మార్కెట్‌లో వుంచడం జరుగుతుంది. పండుగల తరుణంలో ఈవస్త్రాలు కొరతగా ఉన్నాయనే ఫిర్యాదు రాకుండా చూడాలని మంత్రివర్గం అభిప్రాయపడింది. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీకి 4 కోట్ల మీటర్లు కంట్రోలు వస్త్రము ఈవరకే విడుదల చేయబడింది. జనతా చేనేత వస్త్రం 3 కోట్ల మీటర్లు విడుదల చేస్తారు. ఇంతముందు లక్ష మీటర్లు మాత్రమే విడుదల చేయాలని అనుకొని ఉన్నారు. ఈ వస్త్రంపై మీటరు 1 కి సబ్సిడీ రు. 1 నుండి రు. 1.25 పైసలకు పెంచారు.

కిరసిన్, డీసెల్ ధర తగ్గింపు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : కిరోసిన్, హైస్పీడ్ డీసెల్ ఆయిల్ ధరలను 7 పైసలకుపైగా తగ్గించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఈ తగ్గింపు వెంటనే అమలులోకి వచ్చింది. కిరోసిన్, హైస్పీడ్ డీసెల్ ఆయిల్‌పై ఎక్సయిజు సుంకాన్ని లీటరుకు 7 పైసలు తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించడంలో వీటి ధరలు తగ్గాయి.

ఈ తగ్గింపులోపాటు అమ్మకం పన్ను, అక్రాయి మున్నగు వాటిలో పట్టీ మార్పునబట్టి ఈరెండింటి ధర లీటరుకు 7 పైసలకు పైగా తగ్గుతుంది.

వీటిపై ఎక్సయిజు సుంకం తగ్గించినట్లు ప్రభుత్వం ఒక అసాధారణ గజెట్‌లో ప్రకటించింది. ఈ తగ్గింపు వినియోగదారులకు, ముఖ్యంగా బలహీన వర్గాలకు కొంత ఉపశమనం కలిగించగలదని భావించబడింది.

కరువు పరిస్థితులపై మంత్రివర్గ సంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 :

దేశంలో క్షామ పరిస్థితిని ఎదుర్కోవడంలో శీఘ్రంగా చర్యలు తీసుకునేందుకు వీలుగా, క్షామ పరిస్థితులను సదా గమనిస్తూ వుండేందుకుగాను మంత్రివర్గ సంఘాన్ని ఒక దానిని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నేడు నిర్ణయించింది.

ఉప ప్రధాని శ్రీ వై. బి. చవాన్ నాయకత్వంలోని మంత్రివర్గ సంఘంలో కేంద్ర, వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బ్రహ్మప్రకాశ్, ఆర్థిక మంత్రి శ్రీ హెచ్ ఎస్. బహుగుణ, ఉక్కుగనుల మంత్రి శ్రీ కేశవ్ పట్నాయక్, గ్రామీణ అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ భానుప్రతాప్ సింగ్, ప్రణాళికాసంఘం సభ్యుడు శ్రీ జి. పి. కె. రావు వుంటారు.

కేంద్ర మంత్రివర్గం నేటి సాయంత్రం సమావేశమై, ఈ సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది.

హైద్రాబాద్‌లో తిరుపతి లడ్డూ

హైదరాబాదు, సెప్టెంబరు 10:

హైదరాబాదు, సికందరాబాదు, బెంగుళూరు నగరాలలో అక్టోబరు 1 నుంచి తిరుపతి లడ్డూల అమ్మకం నిత్య జరిగే ఏర్పాట్లను తిరుమల తిరుపతి దేవస్థానం వారు చేస్తున్నారు. ఈ నగరాలకు తెచ్చి విక్రయిస్తారు. టి. టి. డి. అధ్యక్షుడు డా. ఎస్. రమేశన్ నేడిక్కడ విలేకరులతో సమావేశంలో తెలియచేశారు.

తిరుమలలో స్వామి దర్శనార్థం వచ్చే పేద భక్తులకు ఉచితంగా ప్రసాదం పంచేందుకు రు. 50 వేల ధర్మనిధి క్రింద జమూలు చేసిన ఖమ్మని జమ్మూ—కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ అబ్దుల్లాను టి.టి.డి. కోరుతుందని ఆయన అన్నారు. ఇదేవిధంగా పోప్‌ను కూడా కోరగలదని చెప్పారు.

ఏ మతం వారిచ్చిన విరాళంలోనూ మతానికి సంబంధించిన పండగ దినాలలో పేదలకు ఉచితంగా ప్రసాదాలు పంచుతారని ఆయన అన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి నిత్య ప్రసాదాన్నాయ పథకం'' అనేకపేరున ఉగాది నుంచి ఇలా ఉచిత ప్రసాదాల పంపిణీ ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు.

ప్రతి దాత ఈ విధికి 500 రూపాయలు చెల్లించాలి. ఈ సొమ్మును అందులో ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తారు. ఆ సొమ్ము మీద వచ్చే రూ. 45 ల వడ్డీతో కొనుగోలు చేసే ప్రసాదాన్ని పేద భక్తులకు పంచి పెడతారు.

ప్రసాదాన్ని ఏరోజు పంచిపెట్టాలో దాత నిర్ణయించి, ఆ రోజున తను గాని తను సూచించిన వ్యక్తి ద్వారా గాని ప్రసాదం పంపకం జరిగేటట్టు చూచుకోవచ్చు.

అందుకు ప్రతిఫలంగా దాత పేరును సుప్రభాత వేళలో శ్రీవేంకటేశ్వరస్వామి సమక్షాన ఉచ్చరిస్తారు.

ఒక దాత ఎన్ని 500 రూపాయలనైనా జమ చేయవచ్చు. ఎన్ని సంవత్సరాలైనా ఈ పథకంలో భాగస్వామి కావచ్చునని శ్రీ రమేశన్ అన్నారు.

రు. 12601 కోట్ల వార్షిక పణాళిక: గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

1979—80 వార్షిక ప్రణాళికా వ్యయం రు. 12601 కోట్లుగా నిర్ణయించబడింది. అప్పుడు ఉపప్రధాని, ఆర్థిక మంత్రిగా ఉన్న శ్రీ చరణ్‌సింగ్ తమ బడ్జెట్ ప్రసంగంలో అంచనా వేసిన దానికన్నా రు. 90 కోట్లు ఎక్కువ.

1978—79 వార్షిక ప్రణాళిక వ్యయం కూడా కోటి రూపాయలు పెరిగింది. బడ్జెట్ ప్రసంగంలో సూచించింది రు. 11,650 కోట్లు కాగా ఇప్పుడు దీనిలో కోటి రూపాయలు పెరిగిందన్న మాట. 1978—79 వార్షిక ప్రణాళిక పెట్టుబడిలో సాధించిన ఈ ఏడాది పెట్టుబడి 16 శాతం పెరిగిందన్న మాట.

ఈ పెరుగుదల ప్రధానంగా వ్యవసాయ అనుబంధ సేవలు, టోపిరాదుల, వరద నిరోధం, విద్యుదుత్పత్తి రంగాలలో కనిపిస్తోంది. 1979—80 వార్షిక ప్రణాళిక పత్రాన్ని ప్రణాళికా సంఘం నేడు విడుదల చేసింది. ఈ వార్షిక ప్రణాళికలో కనీస సరకు కార్యక్రమం, గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వబడింది. దీనిని నిర్ణయించిన కనీసావసరాల కార్యక్రమం వ్యయం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కలిపి రు. 531.28 కోట్లుగా చూపబడింది. గ్రామీణ విద్యుద్దీకరణ, గ్రామాలకు రోడ్లు, ప్రాథమిక విద్య, వయోజన విద్య, గ్రామీణ ఆరోగ్యం, పంచినీటి సరఫరా, భూములు లేని వ్యవసాయ కూలీలకు గృహనిర్మాణం, పట్టణాలలోని మురికివాడల పారిశుద్ధ్యం అభివృద్ధి, పోషకాహార కార్యక్రమం దీని క్రిందికి వస్తాయి.

పోతే గ్రామీణాభివృద్ధికి ఈ వార్షిక ప్రణాళిక వ్యయం రు. 5003.41 కోట్లుగా చూపించారు. ఇది మొత్తం ప్రణాళికా వ్యయంలో 40.13 శాతంగా వుంది.

ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించే రంగాలను గుర్తించి ప్రోత్సహించడం, దీనికు వీలుగా సాంకేతిక మార్పులు చేయడం ద్వారా ఉద్యోగావకాశాలు పెంచాలని దీనిలో ఉద్దేశించారు.

2000 బ్లాకులలో సమగ్ర గ్రామీణాభివృద్ధి ద్వారా అందరికీ ఉద్యోగాలు కల్పించే కార్యక్రమం ఇదివరకే అమలు జరుగుతోంది. 1978—79 లో మరో 300 బ్లాకులకు దానిని విస్తరించారు. ఈ ఏడాది మరో 300 బ్లాకులను కూడా దీని క్రిందికి తీసుకొస్తారు. ఈ ఏడాది పనికి ఆహారం పథకం క్రింద 15 లక్షల టన్నుల ఆహారధాన్యాలను పంచారు.

ఇం. కాం. లో మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చేరిక

భోపాల్, సెప్టెంబరు 10 :

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కమిటీ, యువజన, మహిళా కాంగ్రెసువంటి దాని అనుబంధసంస్థలు పేషన్ స్టూడెంట్సు యూనియన్ మధ్యప్రదేశ్‌విభాగం ఇందిరాకాంగ్రెస్‌లో బేషరతుగా చేరేటానికి నిశ్చయించుకున్నాయని నేడిక్కడ ప్రకటించారు.

మధ్యప్రదేశ్ ప్రముఖ కాంగ్రెస్‌వాదులు పలువురు బేషరతుగా కాంగ్రెస్ (ఐ)లో చేరాలని నిశ్చయించుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేదీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వీరీ నిర్ణయానికి వచ్చారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లో అధికసంఖ్యాకులు కాంగ్రెస్ (ఐ)లో చేరాలని నిశ్చయించుకున్నట్లు సమావేశానంతర విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సేదీ అన్నారు. ఈ సమావేశానికి హాజరైన వారిలో ఎం. పి. సి. సి. ఉపాధ్యక్షులు ఇద్దరు, ప్రధానకార్యదర్శులు ఇద్దరు ఉన్నారు.

కార్యవర్గ సభ్యులు పలువురు, ముగ్గురు ఎం. ఎల్. ఏలు, మధ్యప్రదేశ్ యువజన కాంగ్రెస్, పార్టీ మహిళా విభాగం, రాష్ట్ర ఎస్. ఎస్. యు. ఐ. అధ్యక్షులు, పలువురు జిల్లా కాంగ్రెస్‌ల అధ్యక్షులు, పలు జిల్లా కాంగ్రెస్‌ల ఉపాధ్యక్షులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వారిలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్‌సింగ్ గారు కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చారని, ఏ పార్టీలోనూ చేరరాదని నిశ్చయించుకున్నారని పత్రికలు పేర్కొన్నాయి. అయితే మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) తరపున పని చేస్తారని అన్నారు. ఇదిలా వుండగా వారే మాజీ ముఖ్యమంత్రి అయిన శ్రీ ఎస్. సి. శుక్ల కాంగ్రెస్ కార్యకర్తలు కొన్నిమంది కాంగ్రెస్ (ఐ)లో చేరితే చేరవచ్చునేమో గాని, మీరు ఉండిగా ఆ పార్టీలో చేరుతున్నట్టు వచ్చిన వార్తలను ఖండించారు. సిద్ధాంతాలు, ఆదర్శాలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ వాదు లెవరూ కాంగ్రెస్ (ఐ)లో ఎన్నడూ చేరరని చెప్పారు. అవకాశవాదు లెవరన్నా అలా చేరడం జరగవచ్చునని అన్నారు.

ఏ. ఐ. సి. సి.: ఇందిరకు ఆహ్వానం

బెంగుళూరు, సెప్టెంబరు 10:

12వ తేదీ నుండి యిక్కడ జరిగే ఏ. ఐ. సి. సి. సమావేశానికి శ్రీమతి ఇందిరా గాంధీకి కూడా ఆహ్వానం పంపినట్టు ఏ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి తులసిదాస్ దాస్మున్షీ విలేకరులకు చెప్పారు.

పార్టీ చీలికకు ముందు ఏ. ఐ. సి. సి. సభ్యులుగా వున్న వారందరికీ ఆహ్వానాలు పంపినట్టు ఆయన వివరించారు. సంజయ్‌గాంధీ పార్టీ సభ్యుడు కాదు కనుక ఆయనకు ఆహ్వానం పంపలేదన్నారు.

జనతా (ఎస్)-కాంగ్రెస్ సంఘటనకు పి. పి. ఎం. మద్దతు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

జనతా (ఎస్) — కాంగ్రెస్ సంఘటనకు పి. పి. ఎం. మద్దతును ఆ పార్టీ కేంద్ర నాయకులు పునరుద్ఘాటించారు.

లోకసభ మధ్యంతర ఎన్నికలలో జనతా, కాంగ్రెసు (ఐ) పార్టీలను వోడించేందుకు యితర పార్టీలతో చర్చలు జరుపవలసిందిగా రాష్ట్ర విభాగాలను పి. పి. ఎం. కేంద్ర కమిటీ ఆదేశించింది.

పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ జనతా (ఎస్)— కాంగ్రెసులతో పి. పి. ఎం. పొత్తు రాష్ట్రానికి రాష్ట్రానికి నేరు నేరుగా సంబంధించినదన్నారు.

విశాఖ ఉక్కు ఫాక్టరీ స్థలం అభివృద్ధికి రు. 1 కోటి

విశాఖపట్నం, సెప్టెంబరు 10:

విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన అభివృద్ధి పనులకు చేపట్టే నిమిత్తం విశాఖ జిల్లా కలెక్టరు శ్రీ అర్జునరావుకు భారత ఉక్కు సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. ఎల్. అగర్వాల్ కోటి రూపాయిల చెక్కును అందచేశారు.

శ్రీ అగర్వాల్ ఉక్కు కర్మాగారం స్థలాన్ని అధికారులతో కలిసి వెళ్లి చూచారు. దేశంలో ఉక్కు కొరతగా ఉన్న దృష్ట్యా విశాఖ ఉక్కు కర్మాగారం పని సకాలంలో పూర్తి అయ్యేట్లు చూడటానికి భారత ఉక్కు సంస్థ కృతనిశ్చయంతో ఉందని విలేకరులకు ఆయన తెలియచేశారు. ఈ కర్మాగారం మొదటి దశ నాలుగేండ్లలో పూర్తి కావడం గురించి సందేహం అనవసరం అన్నారు.

సేలం ఉక్కు కర్మాగారం పని అనుకున్న ప్రకారం సాగుతోందనీ, 1981 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు. 1982 నాటికి బొకారో ఉక్కు కర్మాగారం ఉత్పత్తి శక్తి భిలాయ్ ఉత్పత్తి శక్తి 1981 కల్లాను 25 లక్షల టన్నుల నుంచి 40 లక్షల టన్నులకు విడివిడిగా పెరుగుతుందని ఆయన అన్నారు. రూర్కెలా, దుర్గాపూర్ కర్మాగారాలను ఆధునీకరిస్తున్నట్లు తెలియజేశారు.

రాష్ట్ర పరిశ్రమల శాఖ అదనపు డైరెక్టర్ శ్రీ కె. సి. రావు విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారానికి సంబంధించిన అభివృద్ధి పనులకు రు 500 కోట్లు ఖర్చయినట్లు తెలియజేశారు. పని సకాలంలో జరిగేందుకు వీలుగా ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్ధం చేశారని, ఈ కర్మాగారానికి నీరు పేరూద్రిగడ్డ, రాయవాడ, ఏలేరు రిజర్వాయర్ల నుంచి సరఫరా అవుతుందని చెప్పారు.

హర్యానా మంత్రి రాజీనామా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

హర్యానా పబ్లిక్ వర్క్స్‌శాఖ మంత్రి శ్రీ మెహర్‌సింగ్‌రతి శ్రీ భజన్‌లాల్ మంత్రివర్గం నుంచి రాజీనామా చేశారు.

అవినీతి, పక్షపాతం, అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన రోహ్‌తక్ మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ హరిద్వారిలాల్‌ను తొలగించాలని శ్రీ రతి డిమాండ్ చేశారు.

ఈ విషయమై శ్రీ రతిని సంప్రదించట్లు జరుగలేదు కాని, ఆయన రాజీనామాచేసినట్లు హర్యానా భవన్ వర్గాలు ధృవీకరించాయి.

జల విద్యుత్ ఉత్పత్తి తగ్గుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

వర్షపాతం మామూలు కంటే తక్కువగా వున్నందున ఈ ఏడాది జలవిద్యుత్ ఉత్పత్తి 2.8 శాతం తగ్గవచ్చునని కేంద్ర ఇంధనశాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ విలేకరులకు చెప్పారు. రిజర్వాయర్లలో నీటిమట్టము మామూలు కంటే తక్కువగా వుందని, యు. పి. లోని రిహాంద్ రిజర్వాయరు నుండి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన అన్నారు.

గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో ఏప్రిల్, ఆగస్టు మధ్యకాలంలో జలవిద్యుత్ 20 శాతం తగ్గిందని శ్రీ పంత్ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలలో వర్షాభావం వలన గత మాసం విద్యుత్ సరఫరా పరిస్థితి క్షీణించిందని, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా జలమోటారు తదితర రిజర్వాయర్లు నింపకపోతే విద్యుత్ కొరత ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

ఒరిస్సా కూడా విద్యుత్ విషయంలో గడ్డు పరిస్థితినే ఎదుర్కోవలసి వస్తుందని, అక్టోబరు ఆఖరుకు దేశంలో జలవిద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ఖచ్చితమైన గణాంకాలు తెలుస్తుందని ఆయన చెప్పారు.

జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గినా ఈ ఏడాది మొత్తం మీద విద్యుత్ ఉత్పత్తి గత ఏడాదికన్నా 8.2 శాతం పెరుగుతుందన్నారు.

ఆంధ్రలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి: కేంద్రం ఉపేక్షపై ఇందిర విమర్శ

(ఆంధ్రపత్రిక'' ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10:

మమ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడే దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఏర్పడగలదనీ, దారిద్ర్య నిర్మూలన వంటి మహత్తర కార్యక్రమాలు నిర్వహించబడగలవనీ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ చెప్పారు. తమపార్టీ మే నిజమైన కాంగ్రెసు అనీ, దాని ఎడ ప్రజల అభిమానం అపారంగా కనిపిస్తోందనీ, ఆమె నిబ్బరంగా తెలిపారు.

తాము ఆంధ్రప్రదేశ్ నుంచి గానీ, ఉత్తర ప్రదేశ్ నుంచి గాని, ఎక్కడ నుంచి పోటీ చేసినా ఇంకా నిశ్చయించుకోలేదనీ, తమను ఈరెండు రాష్ట్రాలనుంచే గాక, రాజస్థాన్, అస్సాం, మధ్యప్రదేశ్, మున్నగు అనేక రాష్ట్రాలనుంచి పోటీ చెయ్యవలసినదిగా ప్రజలు కోరుతున్నారని శ్రీమతి ఇందిరా గాంధీ సోమవారం లోక్‌సభ్యా అతిథి గృహంలో పత్రికల వారితో మాట్లాడుతూ చెప్పారు.

లోకసభకు అన్ని స్థానాలకు పోటీ చేస్తామనీ, అయితే స్థానికంగా సర్దుబాటులు ఉండవచ్చునన్నారు. పాత సభలో ఉన్నవారందరికీ అభ్యర్థిత్వం ఇస్తామనే నిర్ధారణ గూడా ఇంకా జరుగ లేదన్నారు. అభ్యర్థుల యోగ్యత తదితరాలను గూర్చిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ, మధ్య నిషేధాన్ని గూర్చి పెద్ద పెద్ద కబుర్లు చెబుతూ ప్రాగుబోతులను నుంత్రులుగా ఉంచుకోవడం వంటివి తమకు గిట్టదన్నారు.

అన్ని పార్టీలు కాంగ్రెస్ (ఐ)నే అంటున్నారు ప్రకటిస్తున్నవి కదా అన్న ప్రశ్నకు బదులుగా తమపార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రభుత్వం ఏర్పడగలదనీ, కేంద్రానికి ప్రభుత్వం సుస్థిరమైన ప్రభుత్వం ఉన్నప్పుడే దారిద్ర్య నిర్మూలనవంటి మహత్తర కార్యక్రమాలు అమలు సాధ్యం కాగలదన్నారు. ఆమెను అడిగిన ప్రశ్నలకు ఈ విధంగా సమాధానాలు ఇచ్చారు.''

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష స్థితి చాలా ఉన్నది. వచ్చిన కనిపించే చేలు ఉన్నచోట్ల కూడా నేరు బలంగా లేక ఎండిపోతున్నవి. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ ఏమీ చెయ్యలేదు. (ప్రమీలాల బృందం రావాలని, ఈ పరిస్థితి కేంద్రానికి తెలిపామనీ, ప్రణాళిక సంఘం సభ్యునితో సంప్రతింపులు జరిగినవనీ ముఖ్యమంత్రి తెలిపారు.) మా కాంగ్రెసు పట్ల ప్రజల అభిమానం బాగా ఉన్నది. (ముఖ్యమంత్రి :— అపూర్వం) ఎన్నికల ఫలితాలను గూర్చి చెప్పడానికి నేను జ్యోతిష్కురాలిని గాదు.

దేశంపై కక్ష కొనసాగించడానికి కమిషనులు న్యాయమూర్తులపై ప్రభుత్వం వత్తిడి తెస్తోంది. కమిషన్లు, రాజకీయ ఉద్దేశ్యాల సాధనకు వేసినవని నేను చెప్పిన దానికి నిదర్శనం న్యాయాధీశుల సంగతి చాలు. తీర్పు ఇచ్చాక అయిన్నూ హైకోర్టు న్యాయమూర్తిగా వేశారు. న్యాయమూర్తులకు పంపు తున్న సందేశాలు గూడా మారుతున్నవి.

(మిగతా 3వ పేజీలో)

ఆ. ఐ. సి. సి. సమావేశాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

ఏ. ఐ. సి. సి. సమావేశాలు ఈ నెల 12 నుండి 14 వరకు బెంగుళూరులో జరుగుతాయి. ఈ సమావేశాలకు ఆహ్వానం పంపినట్టు ఏ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి తులసిదాస్ దాస్మున్షీ విలేకరులకు చెప్పారు.

పార్టీ చీలికకు ముందు ఏ. ఐ. సి. సి. సభ్యులుగా వున్న వారందరికీ ఆహ్వానాలు పంపినట్టు ఆయన వివరించారు. సంజయ్‌గాంధీ పార్టీ సభ్యుడు కాదు కనుక ఆయనకు ఆహ్వానం పంపలేదన్నారు.

కొత్తతదంబం

దేవీనవరాత్రి ఉత్సవాలు

మూడవ రోజు సప్తమి తిథి తేదీ 22 నుండి అక్టోబరు 1వ తేదీ వరకు నరసింగనగర్ కాలనీలోని శ్రీ విఘ్నేశ్వర పాండురంగవిఠల్ శర్మ గృహంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుతారు.

నవరాత్రి తిథుల పూజలు, మహామృత్యుంజయ పునశ్చరణ, రుద్రపారాయణము, సప్తశతి పారాయణము, నూత్న నామార్చనలు, బాలా, కుమారీ, సువాసిన్యర్చనలు, ఉపన్యాసాలు, సంగీత కచ్చేరీలు, భరతనాట్య ప్రదర్శనలు, భజనలు జరుగుతాయి.

సిమెంటునగరు

సిమెంటునగరులోని సౌమ్యం సిమెంటు ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవము జరిగినది. సభకు కంపెనీ కార్యదర్శి, అకవుంట్స్ మేనేజరు శ్రీ గోపాలరావు అధ్యక్షత వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎల్. రంగయ్య, పాఠశాల కరస్పాండెంట్ శ్రీ జి. పి. శ్రీరామన్ గురుపూజోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ ఎం. శంకరప్ప, డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషములను, వారి వ్యక్తిత్వమును గూర్చి ఉపన్యసించారు. సేల్స్ మానేజర్ శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ ఎస్. పకృద్దీన్ సాహెబ్ సభలో మాట్లాడారు. శ్రీ డి. బలరామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

కమలాపురంలో ఉపాధ్యాయుల కొరత

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా కమలాపురం ఉన్నత పాఠశాల ఆవరణలో బహిరంగ సభ జరిగింది. సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఎం. సుబ్రమణ్యం ప్రసంగిస్తూ బాలికల పాఠశాలలో తగినంతమంది ఉపాధ్యాయులను గత మూడు సంవత్సరముల నుండి నియమించనందుకు విచారం వెలిబుచ్చారు. ప్రస్తుతము పాఠశాలకు మూడు సెక్షనులు, ఐదుగురు ఉపాధ్యాయులు కావలసి యున్నదన్నారు. పురజనులు, సదరు పాఠశాలకు కావలసిన అదనపు గదులకు వారి వాటాగా రు. 15 వేలు ఇచ్చు సంవత్సరముల క్రిందట చెల్లించినప్పటికీ నిర్మాణము జరగనందుకు సర్పంచ్ శ్రీ జి. వి. సుబ్బారెడ్డి విచారం వ్యక్తం చేశారు. బాలుర పాఠశాల పబ్లిక్కు పరీక్షలలో 98 శాతం, బాలికల పాఠశాల నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి నందుకు ఉపాధ్యాయులను శ్రీ అల్లా బక్స్ శాస్త్రి అభినందించారు.

లోపభూయిష్టమైన పరీక్షా విధానము వలన విద్యా స్థాయి దిగజారినదని శ్రీ ఎం. జి. పాకు అభిప్రాయపడిరి. విద్యార్థులు దొంగలా చదువుకోవలసినది, క్రమశిక్షణతో మెలగాలని బి. డి. వో. శ్రీ వెంకటరావు, శ్రీ టి. నారాయణ కోరారు.

ఉపాధ్యాయులు తమ విద్యుక్త ధర్మమును నెరవేర్చవలయునని ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. వి. కొండన్న ఉపాధ్యాయ మిత్రులకు సలహా ఇచ్చారు.

అనంతరము పూర్వ విద్యార్థి శ్రీ సి. సుబ్బన్న పాట కచ్చేరి చేశారు.

కదిరి

కదిరి బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభకు కదిరి తూర్పు బి. డి. ఒ శ్రీ జి. శేషగిరిరావు అధ్యక్షత వహించగా, డా. యస్. రాధాకృష్ణన్‌గారి మహాత్మ్యాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థినులు క్రమక్షణపై ప్రసంగించారు. పౌరసంబంధ శాఖాధికారి శ్రీ ఎస్.బి. అబ్దుల్ కాదర్ కూడా సభలో మాట్లాడారు. ప్రారంభములో శ్రీ నరసింహారెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. శ్రీ పుల్లన్న వందన సమర్పణ చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు తేనీటి విందు ఏర్పాటు చేయబడింది.

హిందూపురం మెడ్యూల్డు కులాల ఉద్యోగుల సంఘం

హిందూపురంలోని షెడ్యూల్డు కులాల ఉద్యోగులు, ఎన్. జి. వో.ల సమావేశం శ్రీ ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఉద్యోగుల సంఘం హిందూపురం శాఖను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ శాఖ నూతన కార్యవర్గానికి ఈ క్రిందివారు ఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ ఎం. నరసింహమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ ఆర్.నరసింహులు, శ్రీ గంగప్ప, ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్. నరసప్ప, సంయుక్త కార్యదర్శులు శ్రీ కె. జి. నరసింహులు, శ్రీ బి. శేఖర్, కోశాధికారి శ్రీ పి. కదిరప్ప. సభ్యులు సర్వశ్రీ ఎన్. ఎన్. కృష్ణయ్య, కదిరి, కొండప్ప, చిన్నప్ప, శివానంద, జి. నరసింహులు, కె. జి. తిమ్మప్ప, బి. కె. గంగప్ప, రామప్ప నరసింహప్ప కదిరప్ప, గంగప్ప కె. జి. గంగప్ప, మైలారప్ప నంజప్ప.

బనగానపల్లిలో సాంస్కృతిక కార్యక్రమాలు

బనగానపల్లిలో అరుణభారతి ఆధ్వర్యాన సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. అరుణభారతి అధ్యక్షులు శ్రీ వై. రామమోహనరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

నవజ్యోతి నాటక కళాసమితి నంద్యాల వారు 'దారి తప్పిన ఆకలి' నాటిక ప్రదర్శించారు. ఇందులో నంద్యాల న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ డి. సి. సత్యం ధ్వన్యనుకరణ చేశారు. శ్రీ వింజమూరి కృష్ణమూర్తి 'చాణక్య' ఏకపాత్రాభినయం చేశారు.

శ్రీ బి. దేవదానం సినీ నటుల నటనను అనుకరించారు. శ్రీ ఎన్. ఎం. మస్తాన్ వందన సమర్పణ చేశారు.

జమ్మలమడుగు

స్థానిక లండన్ మిషన్ కాన్వెంటు బాలికోన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా సాయంత్ర సభ జరిగినది. ప్రధాన వక్తగా స్థానిక జూనియర్ కళాశాల ఆంధ్రోపాధ్యాయుడు, యువజన సాహితీ సమాఖ్య ప్రధానకార్యదర్శి విద్వాన్ శ్రీ ఎస్. కమాల్ సాహెబ్ పాల్గొన్నారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి మేరీ సామ్యూల్ అధ్యక్షత వహించారు. తొలుత టి. సరోజ, శాంత, ఎస్తేర్ ప్రార్థనా గీతంతో సభ ప్రారంభమైనది. ప్రధానాంధ్రోపాధ్యాయిని శ్రీమతి సుజాతమ్మ వందన సమర్పణతో సభ ముగిసినది.

ఉపాధ్యాయ దినోత్సవం

ఆదోని వై. యం. సి. స్కూలులో విద్యార్థులే గురుపూజా ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు తొలగా పాల్గొన్నారు. సదస్సు తరగతి విద్యార్థి చిరంజీవి ఏ. జనార్దనరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు. చిరంజీవి హెచ్. రవి వందన సమర్పణ చేశారు.

స్థానిక అక్కుప్పల్లి మున్సిపల్ కళాశాల ప్రిన్సిపాలు శ్రీ యం. జి. నరసింహమూర్తి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. శ్రీ ఏ. చంద్రమౌళి, శ్రీ రాజీ సత్యనారాయణ శ్రీ ఎం. జి. నరసింహమూర్తి ఉపాధ్యాయుల కర్తవ్యాన్ని గురించి ప్రసంగించారు. (స్వ. వి.)

వీడ్కోలు సభ

అనంతపురం జీవిత బీమా సంస్థ ఏజెంట్ శ్రీ ఎ. రామయ్య మద్రాసుకు బదిలీ అయిన సందర్భంగా కడప డివిజనల్ మేనేజరు శ్రీ పి. ఆర్. వేణుగోపాల్ అధ్యక్షతన వీడ్కోలు సభ జరిగింది. బ్రాంచి మేనేజరు శ్రీ అబ్దుల్ కాదర్ సాహెబ్, శ్రీ రామయ్య సేవలను ప్రస్తుతించారు. శ్రీ టి. సుబ్బారాయుడు వందన సమర్పణ చేశారు.

రాయదుర్గం లయన్స్‌క్లబ్ సమావేశం

రాయదుర్గం లయన్స్ క్లబ్ సమావేశం అసిస్టెంట్ ఇంజనీరు, క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. గురుమూర్తి అధ్యక్షతన జరిగింది. డా. జానకమ్మ ప్రార్థనగీతం ఆలపించారు. కార్యదర్శి శ్రీ అనంత రామాచార్యులు క్లబ్ కార్యకలాపాలను వివరించారు. జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, లెక్చరర్ టీచర్ శ్రీ వెంకట రమణ పండిత నిత్యారామరాజు శ్రీ పాటిల్ ఈశ్వర రెడ్డి పరిచయం చేశారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎస్. సి. శేషాద్రి మాట్లాడారు. అతిథులను సత్కరించారు. (స్వ. వి.)

శతాధిక వృద్ధురాలి మృతి

నంద్యాల, సెప్టెంబరు 10: శతాధిక వృద్ధురాలైన శ్రీమతి నూకాల అక్కయ్య శనివారం 4 న ఇక్కడ చనిపోయింది. ఆమె పట్టణంలో ఆర్య వైశ్య హోటల్‌ను దువుతున్నది. (స్వ. వి.)

మారుతీ సంస్థకు నిబంధనలతో నివిత్తం లేకుండ దిగుమతి లైసెన్స్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10

మారుతీ సంస్థ మూసివేతకు ఉత్తరువు చేసేవరకూ ప్రజల నుండి పెట్టుబడిని కోరకుండానే నడిచిందని ఇది చిత్రమైన విషయమని గుప్త కమిషన్ పేర్కొన్నది.

ప్రైవేట్‌గా డబ్బు సేకరించడానికి గాను ఈ సంస్థ ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన పథకాన్ని ప్రభుత్వం ఆర్థిక సంస్థలు ఆమోదించాయనే అర్థం వచ్చేలా 1972 జూలై 1975 జనవరి మధ్య శ్రీ సంజయ్ గాంధి అనేక అనత్య ప్రకటనలు చేశారని, మారుతి పథకాన్ని నిజానికి సూత్రప్రాయంగా గానీ మరలాగానీ ప్రభుత్వం ఆర్థిక సంస్థలు ఎప్పుడూ ఆమోదించనేలేదని కమిషన్ వెల్లడించింది

కారు వచ్చేది లేదని తెలుసుకుని ఏజన్సీ రద్దు చేసుకున్న డీలర్లను డిపాజిట్‌లో కొంత భాగాన్ని వాటాగా మార్చమని పత్తిడి చేయడం జరిగిందని, భయంతో వారందుకు ఒప్పుకున్నారని కమిషన్ తెలిపింది. స్వర్గీయ ఎల్. ఎన్. మిశ్రా కేంద్రమంత్రిగా వున్న రోజులలో మారుతికారు డీలర్లకోసం ప్రయత్నించారని వెల్లడి చేసింది.

1971 జూన్‌లో మారుతి లిమిటెడ్ ఆరంభించబడింది. అంతకుముందే 1970 సెప్టెంబరులో మారుతి టెక్నికల్ సర్వీసెస్ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది. 1974 ఫిబ్రవరిలో మారుతి హెవీ వెహికల్స్ సంస్థ వెలసింది.

ఇవన్నీ మారుతి పబ్లిక్ లిమిటెడ్ సంస్థ నుంచి డబ్బు లాగడానికి ఏర్పాటు చేయబడినవని వీటి వ్యవహారం చూడగానే బోధపడు తుందని కమిషన్ వ్యాఖ్యానించింది.

శ్రీ సంజయ్ గాంధికి అంత జీతం తీసుకోడానికి సాంకేతిక విషయాలలో గానీ యాజమాన్యంలోగానీ అర్హతలేమీలేవని కమిషన్ అభిప్రాయపడింది. శ్రీ సంజయ్‌గాంధి వదిన శ్రీమతి సోనియాగాంధి విదేశీయురాలు అయినప్పటికీ ఆమె 1973 జనవరి నుంచి 75 జనవరి వరకు మారుతి టెక్నికల్ సర్వీసెస్ సంస్థకు మానేజింగ్ డైరెక్టర్‌గా చాలా పెద్ద మొత్తం తీసుకున్నారని ఆమెకూ ఆ హోదాకి కావలసిన అర్హతలు లేవని కమిషన్ తెలిపింది.

మారుతి లిమిటెడ్ పబ్లిందినే మిగిలిన రెండు ప్రైవేట్ కంపెనీల వారు కూడా వినియోగించుకోవడంవల్ల పబ్లిక్ కంపెనీ నుంచి ప్రైవేట్ కంపెనీలకు పరోక్షంగా నిధులు మళ్ళించడం జరిగిందని కమిషన్ తెలిపింది.

ట్రక్ (ట్రాక్టర్లు), మోటార్ (కార్లు) మారుతి రోడ్ రోలర్లను కొనడంలోను మారుతి సంస్థకు బస్ బాడీల నిర్మాణానికి కాంట్రాక్టులు ఇవ్వడంలోనూ ప్రభుత్వ శాఖలు అనవసరపు మొహమాటానికి పోయి నట్లు కమిషన్ అభిప్రాయ పడింది.

భారీ శకటాల తయారీలో మారుతి ప్రయత్నానికి మరెవరూ పోటీ రాకుండా ఒక పథకం ప్రకారం చేశారని, మారుతి టెక్నికల్ సర్వీసెస్ సంస్థకు నిబంధనలతో సంబంధం లేకుండా దిగుమతి లైసెన్సులు ఇచ్చారని, కమిషన్ తెలిపింది. నిబంధనల గురించి అడగడానికి అధికారులు భయపడ్డారు, శ్రీ సంజయ్‌గాంధిని బుజ్జగింపెట్టిన వారికి పట్టిన గతి ఏమిటో అధికారులకు బాగా తెలుసు అని కమిషన్ పేర్కొన్నది.

ఈ కారు నమూనాను అహ్మద్ నగర్‌లో గల వాహనాల పరిశోధన, అభివృద్ధి సంస్థలో పరీక్షకు పంపకుండా వుండటానికి శ్రీ సంజయ్ గాంధి విశ్వ ప్రయత్నం చేశారు. ఎందుకంటే ఈ కారు పరీక్షలకు నిలబడలేదు అని ఆ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పని చేసిన వింగ్ కమాండర్ ఆర్. పి. చౌధురి స్వయంగా చెప్పారు. చివరికి 1974 ఫిబ్రవరిలో కారు నమూనా అహ్మద్‌నగర్‌కు పంపబడింది. అయితే ఈ కారుకి ఎన్. ఎ. యు. జర్మన్ ఇంజన్ బిగించబడి వుంది ఈ ఇంజను రెండింటిని శ్రీ సంజయ్ గాంధి వద్ద పని చేసే ఒక జర్మన్ దిగుమతిచేసుకున్నారు. వాటిలో ఒకదానిని ఈ కారుకి బిగించారు. వేతరు.

కేంద్రప్రకటన

శ్రీ పూర్‌రాజధర్మచందభైన్ అండు కో, పేపర్ బ్రోకర్, నై వెం. 16618/67 పి.జి.ఆర్ వెం. 4/66 పోస్టు ఆఫీసు రోడ్డు రేషంగంటు వారి వద్ద కుదవపత్రములని వాయిదా పోయిన పగలు ఇతరములు సదరు లబ్ధదారులు 15.9.79 తేది పగలు 10 గంటలకు ప్రభుత్వముచే అనుమతి పొందిన తి ద్వారా బహిరంగ వేలం జరగవలసి వేలం చేయబడునని తెలియపరచబడుచున్నది.

గమనిక: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు చట్టం అల్డిలైన్స్, రూల్సు అనుసరించి మీలో ఎవరికి నైనా పర్తించిన తగు నిదర్శనములతో వేలం తేదీరోజున మాకు తెలియపరచవలెను.

కె.ఎం. రామచంద్రయ్య శెట్టి
ప్రభుత్వ అనుమతి పొందిన వేలందారు
నెం. 17. బజారు వీధి. తిరుపతి.

బహిరంగ వేలం

కాలపరిమితి గడిచినప్పటికిపిడిచని పద్దులకు

1. శ్రీ బాలాజీ పేపర్ బ్రోకర్ చిత్తూరు తిరుపతివారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిచిపెట్టని పద్దులు సేలు కేటలాగులో వివరించిన ప్రకారం 17.9.79 ఉదయం గం. 10ల నుండి చిత్తూరు, తిరుపతిలో బహిరంగంగా వేలము జరపబడును.

2. లక్ష్మి వెంకటేశ్వర అండ్ కంపెనీ, పేపర్ బ్రోకర్స్ 7-256, మిట్టవీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి విడిచిపెట్టని పద్దులు సేలు కేటలాగులో వివరించిన ప్రకారం 17-9-79 తేది మధ్యాహ్నం గం.3ల నుండి 7-256 మిట్టవీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

గమనిక: పై వేలములకు వలసినంతమంది గల అపిముల కు ఎట్టి ఆక్షేపణలు ఉన్నను తగు నిదర్శనము మీసిన వారి పద్దులు వేలము నుండి మినహాయించబడును.

కె. వి. రామకృష్ణశాస్త్రి,
ప్రభుత్వము అనుమతించిన వేలములదారు
11/268, పంతపేట, కె ల్లూరు.

'కూర ధరల పెరుగుదలకు కారణం ఎగుమతి కాదు'

హైదరాబాదు, సెప్టెంబరు 9: కూరగాయల ధరల పెరుగుదలకు పర్షియన్ సింధుశాఖ దేశాలకు ఎగుమతులు కారణంకాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య సంస్థ అధ్యక్షుడు శ్రీ టి. ఆర్. చౌదరి అన్నారు.

శ్రీ చౌదరి శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, అనావృష్టి పరిస్థితులే కూరగాయల ధరల పెరుగుదలకు కారణమని చెప్పారు.

రోజూ 50 టన్నుల కూరగాయలు ఎగుమతి చేస్తున్నామని ఒప్పుకున్నా, నిజానికి అరటన్ను మాత్రమే ప్రభుత్వ వాణిజ్య సంస్థ ఎగుమతి చేస్తున్నదని ఆయన అన్నారు. ప్రత్యేకించి ఇందుకోసమే సేకరించిన గ్రామాల్లో ఎగుమతి కోసం కూరగాయలు పెంచకానికి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలు సహకార సంఘాలు ముందుకు వచ్చాయని, వీరు ఉత్పత్తి చేసే కూరగాయల్లో 50 శాతం మాత్రమే వాణిజ్య సంస్థ ఎగుమతి చేస్తున్నదని శ్రీ చౌదరి వివరించారు.

గత నెలరోజుల్లో 25 టన్నుల కూరగాయలు మాత్రమే ఎగుమతి చేశామని కూడా ఆయన తెలిపారు.

మితిమీరిన రవాణా చార్జీలు చెల్లించవలసిన అవసరం లేకుండా హైదరాబాద్ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ విమానాశ్రయంగా మార్చాలని శ్రీ చౌదరి కోరారు.

ఒక్క టన్ను కూరగాయలు పర్షియన్ సింధుశాఖ దేశాలకు ఎగుమతి చేయడానికి రు. 1600 అధికంగా చేల్లిస్తున్నామని ఆయన చెప్పారు.

హైదరాబాదులో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు అవసరాన్ని ఎటీసీల దాన ఢిల్లీ వెళ్ళినప్పుడు కేంద్ర టూరిజం మంత్రి శ్రీ అంకీనీడు ప్రసాదరావుకు నివేదించామని, ఈ విషయం పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారని శ్రీ చౌదరి చెప్పారు.

ఆంధ్ర టూరిజం శాఖ మంత్రి [illegible] లోడా మిస్రీ త్వరలో ఇదే వ్యవహారంపై ఢిల్లీ సందర్శించగలరని కూడా ఆయన తెలిపారు.

కర్నూలు ప్రభుత్వ జూనియరు కళాశాల విద్యార్థి ఇంటర్మీడియేటు పబ్లిక్ పరీక్షలలో ఉత్తమశ్రేణి మార్కులు పొందిన సందర్భంలో శ్రీమతి షేక్‌మహుల బహుమతి ప్రధాన పత్రాన్ని సమర్పిస్తున్నప్పుడు తీసిన చిత్రం.

మరో 30 ఏళ్లలో తాజ్ శిథిలమైపోయే ప్రమాదం

మద్రాసు, సెప్టెంబరు 10: పదుగురు చదువురు తుద్ధి కర్మాగారాన్ని ప్రస్తుతం ఉన్న చోటు నుంచి మరో చోటుకి తక్షణం తరలించకపోతే దాని నుంచి బహిర్గతమయ్యే కాలుష్య కారక పదార్థాల వల్ల మరో 30 సంవత్సరాలలో తాజ్‌మహల్ సర్వవిధాలా శిథిలమైపోతుందని ఆంధ్ర విశ్వ విద్యాలయంలో పరిసర ఆరోగ్య ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ టి. శివాజీరావు హెచ్చరించారు.

ఒక్క తాజ్‌మహల్ గాక ఫతేపూర్, సీక్రీ కట్టడాలు, బిరత్‌పూర్ పక్షుల సంరక్షణ కేంద్రం కూడా నాశనమైపోతాయని, ఆగ్రా పట్టణానికి మంచి నీరు సరఫరా చేసే ఏకైక వనరు అయిన యమునానదిలోని నీరు కలుషితం కావడం వల్ల ఆగ్రా ప్రజలందరికీ ఉదరంలో పుట్టకురుపు వ్యాధి వచ్చి ప్రమాదం ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు.

ఈ చదువురుతుద్ధి ప్రాణకణ సమూహం దించినప్పుడు పరిసరాలు, వాతావరణానికి సంబంధించిన అంశాలను గురించి ఆలోచించడం జరగలేదని ఆయన అన్నారు.

ఈ చదువురుతుద్ధి కర్మాగారాన్ని ఎటూ వంటి చోటుకు తరలించడం ఒక్కటే మార్గంతరమని ప్రొఫెసర్ రావు చెప్పారు. ఈ తరలింపుకు కేవలం పది కోట్ల రూపాయలు ఖర్చవుతుందని, తాజ్‌మహల్ వల్ల సాలుసరిని వచ్చే 80-100 కోట్ల రూపాయల రాబడితో పోలిస్తే ఇది చిక్కలోకి తీసుకోదగ్గ మొత్తం కాదని ఆయన పేర్కొన్నారు.

ట్రావెల్ ఏజెంట్స్ ఎసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ పై విషయాలు తెలిపారు

నిజాంనగలఎగుమతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: నిజాం రాజు ట్రస్ట్ అనుమతిస్తే 97 నగలూ ఎగుమతి చేయబడుతాయని ట్రస్టు అధ్యక్షుడు శ్రీ ఆర్. ఎన్. మల్‌హోత్రా చెప్పారు. ప్రదర్శనానంతరం వాటికి నిలువలేదని పురాస్తు పరిశోధనాశాఖ నిర్ణయించిందని, అందువల్ల వాటిని ఎగుమతి చేయడంలో ఇబ్బంది వుండదని శ్రీ మల్‌హోత్రా తెలిపారు.

ఆవుదూడ గుర్తు: ఎన్నికల సంఘానికి కాంగ్రెస్(ఐ) విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 ఆవుదూడ ఎన్నికల గుర్తు తమకు కేటాయించాల్సిందిగా తాము చెప్తున్న కారణం పరిష్కార మార్గాంతరాలన్నీ ఆలోచించి ఎన్నికలకి కేటాయించి వద్దని కోరుతూ ఎన్నికల సంఘానికి తాము పంపిన వారం తరఖాస్తు విస్తృతమని కాంగ్రెస్ [ఐ] ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ఆర్. అంతూలె విన్న తెలియజేశారు.

1978 జనవరి నెలలో సంభవించిన తరువాత ఆవు దూడ చిహ్నం కాంగ్రెస్‌పార్టీ గుర్తుగా మిగిలి పోగా, గత సంవత్సరం కన్నా రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పార్టీకి "హస్తం" గుర్తు కేటాయించబడింది.

సెప్టెంబరు 13 న ఇక్కడ జరిగే కాంగ్రెస్ [ఐ] ఎ. ఐ. సి. సి. సమావేశంలో రేఖాయోక్క అర్థిక పరిస్థితి, అంతర్జాతీయ సంబంధాల విషయంలో పద్నాగ్రి తీర్మానాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని శ్రీ అంతూలె తెలియజేశారు.

మారుతి కమిషన్ నివేదికను చిత్తవిరుద్ధంగా తప్పు అభిప్రాయంలో వుంచుకొన్న శ్రీ చంద్రశేఖర్ పై తగిన చర్య తీసుకోవలసిందిగా రాజ్యసభలో కాంగ్రెస్ [ఐ] పార్టీ నేత శ్రీ యశ్వంతరావ్‌చవాన్ విన్న రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ మొరార్జీదేశాయ్ కుమారుడు శ్రీ కాంతిదేశాయ్ పైన, ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ కుటుంబ సభ్యుల పైన ఆరోపించి బడిన అవినీతి అక్రమాల పై ఒక విచారణ సంఘాన్ని నియమించాల్సిందిగా కూడా శ్రీ సింగ్ రాష్ట్రపతికి ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు.

బాలల శిబిరం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: అఖిల భారత బాలభవన్ బాలల శిబిరం ఇక్కడ ప్రారంభించబడింది. బాలభవన్ ఆవరణలో ఈ శిబిరం 3 రోజుల పాటు నిర్వహించబడుతుంది.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, పాండిచ్చేరి మొదలైన ప్రాంతాలకు చెందిన బాలలు 200 మందికిపైగా ఇందులో పాల్గొంటున్నారు. వీరంతా 10.15 సంవత్సరాల మధ్యవారు.

ఇక్కడ సాంస్కృతిక ప్రదర్శనలతోను, బోటింగ్, పాన్‌గేట్ ఆర్ట్స్ మొదలైన కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల మరియు విద్యుచ్ఛక్తి శాఖ, ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు తనిఖీక్షేత్రపు సర్కిలు, సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా.

నెం. డి. బి./51/యస్ బి-1/162M, ది. 4.9.79.

టెండరు నోటీసు నెం. 4/79-80

ఈ దిగువ పేర్కొనబడిన కంట్రాక్టు పనికి గాను సీలువేసిన టెండర్లు క్రిందనుదహరించిన పనులకు దానికెదురుగా నూచించిన తేదీలలో రిజిస్టర్డు కాన్టు 1 సివిల్ కాంట్రాక్టర్లు నుండి మరియు పేరుగాంచిన సంస్థలనుండివరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, ఏలేరు కాకినాడ వారి కార్యాలయమునందు తేదీ 9.10.79 మ. 12.00 గం.లకు తీసుకోబడును. అదే రోజున గం. 12.30 నిముషములకు టెండరులు తెరువబడును.

క్ర.సం.	పని పేరు	కాంట్రాక్టు వర్గము	దరావతు సొమ్ము: డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేక పలానా బ్యాంకు గ్యారంటీ ద్వారా వసూలవుతుంది 1½%వంతున	దరావతు సొమ్ము: అగ్రిమెంటు పత్రమునకు బ్యాంకు గ్యారంటీ అమ్మకము పత్రంలో మాత్రమే	టెండరు షెడ్యూలు అరిదు	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి శాఖకు	టెండరు పత్రములు లభ్యమగు తేదీలు	టెండరు పత్రములు తీసుకోవడము ఆఖరుతేదీ	టెండరు పత్రములు తీసుకోవడము కొరకు పరిమితి
[1]	[2]	[3]	[4]	[5]	[6]	[7]	[8]	[9]	[10]
1.	ఏలేరురిజర్వాయరుప్రాజెక్టులోని 1 వ్యాపువందు 30 మీ. నుండి 670మీ. వరకు "ఆర్.సి.సి." డయాఫ్రమ్ వాల్ 0.80 మీ. మందములో నిర్మించుట.	L. S.	రూ. 76000	రూ. 51000	రూ. 105	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఏలేరు రిజర్వాయరు కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.1 పీఠేశ్వరము.	28.9.79 నుండి 5.10.79 వరకు	25.9.79	9 నెలలు
2.	ఏలేరురిజర్వాయరుప్రాజెక్టు నందు 8 వ వంజరు గ్యాపులో అప్రోచ్ వాల్ మీ. 0.00 నుండి మీ. 225 వరకు అనగా స్పిల్‌వే రెగ్యులేటర్ వరకుత్రవ్వుట మరియు స్పిల్ వేరెగ్యులేటరు పునాదులను [+]78.00 నిలిపివేస్ వరకు త్రవ్వుట	L.S.	107000	71000	105	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఏలేరు రిజర్వాయరు కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.2 కాకినాడ.	28.9.79 నుండి 5.10.79 వరకు	25.9.79	12 నెలలు
3.	ఏలేరు రిజర్వాయరు 3వ వంజరు గ్యాపునందు స్పిల్‌వే రెగ్యులేటరు నుండి పవర్ స్టేషన్ కోర్సు మీ. 0.00నుండి 265మీ. వరకు త్రవ్వుట.	L. S.	184000	123000	105	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఏలేరురిజర్వాయరు కన్‌స్ట్రక్షన్ డివిజన్ నెం.2 కాకినాడ.	28.9.79 నుండి 5.10.79 వరకు	25.9.79	10 నెలలు

3. టెండరు పత్రములు ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు కాకినాడ వారి కార్యాలయము నుండి పైన ఉదహరించబడిన తేదీలలో పొందవచ్చును.

4. టెండరు ఫారముల కొరకు ధరఖాస్తులతో టెండరు ఫారముల ఖరీదులతో కూడిన విధముగా ప్రభుత్వ చలానాతో 7 వ గదిలో చూపిన విధముగా 832 వ్యాసు తెమ్మెచ్చు" కు జవాబుకట్టు పదరు చలానాను అతికించవలెను.

5. టెండరు పత్రములను సదరు టెండరు ధరఖాస్తుదారులు స్వయముగా గాని లేకపోతే అధికారి పొందబడిన ఏజంట్లు ద్వారా గాని పొందవచ్చును. టెండరు పత్రములు పోస్టు ద్వారాపొందగోరువారుధరఖాస్తులోపాటుసాలుగు రూపాయలుఅదనముగాచెల్లించవలెను. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనయినా సకాలములో చేరని యెడల సూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టి బాధ్యతయును లేదు.

6. ఆంధ్రప్రదేశ్ [ఐ అండ్ పి, డిపార్ట్‌మెంట్] చీఫ్ ఇంజనీరు వారివద్ద రూ. 50,000డిపాజిటు చేసిన టెండరు ధరఖాస్తుదారులు ఒక శాతమును వంతున గరిష్ఠ ధరావత్తు సొమ్ము రూ. 75,000 లకు మించకుండా కట్టుటకు అర్హులు.

7. టెండరు పత్రములు క్లాజు నెం. 6 ప్రకారమునుగాని, క్లాజు నెంబరు 2 లో తాకబడిన గదిలో చూపిన విధమునకు గాని భిన్నముగా ఉన్నయెడల టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

8. డిపార్టుమెంటు వారు సమ్మతి చేసిన టెండరు షెడ్యూలుకు భిన్నముగా వచ్చిన టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

9. ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిలు సూపరింటెండింగ్ ఇంజనీరు కాకినాడ వారికి ఏ టెండరునైనా లేదా అన్ని టెండరులను ఏ విధమైన సంతృప్తి ఇవ్వవలసినదని లేకుండా నిరాకరించుటకు అధికారము గలదు.

10. టెండరు ఫారము ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

(సం) టి. వి. రామచంద్రరెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు
ఏలేరురిజర్వాయరు ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిల



కాంగ్రెస్—ఐ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి ఆదివారం రాత్రి హైదరాబాదులో జరిగిన పార్టీ కార్యకర్తల సభలో ప్రసంగిస్తున్న దృశ్యం. చిత్రంలో రెవెన్యూ మంత్రి శ్రీ జనార్దన రెడ్డి, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, ఆర్థిక మంత్రి శ్రీ రాజారాం, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ ఎం. వి. అంజీలు ప్రభృతులనుకూడ చూడవచ్చు.

ఇందిరాకాంగ్రెస్-జనతా-ఎస్‌లతో కలిసేదిలేదు: జగ్‌జీవన్ ప్రకటన

భువనేశ్వర్, సెప్టెంబరు 10.

ఎన్నికల అనంతరం జనతాపార్టీ, జనతా (ఎస్)లో కలిసిపోవడం జరుగదని శ్రీ జగ్‌జీవన్ రాం ప్రకటించారు. విలేకరులప్రశ్నకు జవాబిస్తూ జనతా (ఎస్) కాంగ్రెసు (ఇందిరా)కంటికి సమదూరంలో వుండడం అవసరమని భావిస్తున్నా మన్నారు. శ్రీమతి గాంధిని అధికారంలోకి రానివ్వకుండా అడ్డుకోవడానికి జనతా, జనతా (ఎస్)ల మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేస్తారా? అని ప్రశ్నించగా "జనతా (ఎస్)వారు ఆమె కంటె మంచివారనా మీ అభిప్రాయం?" అని ఎదురు ప్రశ్న వేశారు.

జనతాపార్టీ మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటు చేయడం గురించి అడుగగా, ఆ సంగతి ఎన్నికలయాక ఆలోచిస్తామని చెప్పారు. స్థిరమయిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కావలసిన పూర్తి మెజారిటీగా తమ పార్టీ సంపాదిస్తుందన్న ఆశను వ్యక్తం చేశారు దేశంలో జనతా (ఎస్) అనలు రంగంలోనే లేని పెక్కు చోట్ల ప్రధానంగా జనతా — కాంగ్రెస్ (ఇం) మధ్యనే పోటీ వుంటుందని సూచించారు. అనేక రాష్ట్రాలలో తమ పార్టీ అన్ని స్థానాలకు అభ్యర్థులను నిలుపుతుందని [illegible] పార్టీ ప్రకటించాలని, [illegible] ఆశను వెలిబుచ్చారు. [illegible] సంప్రతింపులు కొనసాగుతున్నవని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో పోటీ విషయమై పార్టీ ఎత్తుగడ గురించి స్థానిక నాయకులు చర్చిస్తున్నట్లు వెల్లడించారు.

ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఈ ఎన్నికలలో ఎమర్జెన్సీ అత్యాచారాలు గురించిన ప్రచారం జరుగదన్నారు అనలు ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటి నుంచి గాక ఫిరాయింపుల మూలంగా ఏర్పడుతోందని, చెప్పారు. జనతా ప్రభుత్వం సాధించిన విజయాలు, భవిష్యత్తు కార్యక్రమం గురించి ముఖ్యంగా ప్రచారం జరుగు తుందని వివరించారు. కాశ్మీరు గురించి పాకిస్తాన్ ఆధ్యక్షు డి బెదరింపు, భూటాన్‌లో చైనా ఆక్రమ ప్రవేశం మూలంగా భారత్ భద్రతకు తక్షణ ప్రమాదం ఏదీ కలుగబోదని భావిస్తున్నామని, అనలు ఆ రెండు దేశాలకు అంతరంగిక సమస్యలు చాలా వున్నాయని చెప్పారు. చైనా శాసనసభను వాయిదా వేశామని సభాపతి శ్రీ పడియాచే తెలియజేశారు.

అరుణాచల్ పీపుల్స్ పార్టీ పేరు నమైక్యత అరుణాచల్ పీపుల్స్ పార్టీగా మార్చామని, తమ 20 మంది శాసనసభ్యులు మద్దతు వున్నదని, ప్రతిపక్ష నాయకుడు శ్రీ టి. మోరిబా తెలియ జేసినట్లు, సభాపతి వెల్లడించారు, తమ పార్టీని ప్రతిపక్షంగా గుర్తించమని కూడా ఆయన కోరారని, అయితే మెజారిటీ మద్దతు వున్నదని తెలిపే పత్రాన్ని ప్రతిపక్షంగా గుర్తించడం రాజ్యాంగ విరుద్ధం కాగలదని సభాపతి అన్నారు.

సాగర్ ఎడమకాల్వ క్రింది భూమిలో లక్ష ఎకరాలలో వేరుశనగపంట

మిర్యాలగూడా, సెప్టెంబర్ 10:

నాగార్జునసాగర్ ఎడమ కాలువకింద సాగు అయ్యే మూడున్నర లక్షల ఎకరాల భూమిలో రెండున్నర లక్షల ఎకరాలలో మాత్రమే ఈసారి వరినాట్లు వేశారు. తక్కిన లక్ష ఎకరాల భూమిలో వేరుశనగ పంట వేయాలని నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతం అభివృద్ధి మండలి ఇక్కడ సమావేశమై నిర్ణయించింది. ప్రస్తుతం వరి వేసిన రెండున్నర లక్షల ఎకరాలలో రెండవపంటగా రుశనగకాకుండా ఆరుతడిపంటలు వేయాలని రాబోయే కూడా వచ్చే ఏడాది మార్చి వరకే సాగునీరు అందజేయాలని నిశ్చయించింది.

ప్రధాన కాలువలో నీరు ఇంకిపోకుండా సిమెంటు పూత పూయించడానికి 60 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని, అప్పటి వరకు తాత్కాలికంగా రెండు కోట్ల రూపాయల ఖర్చుతో కుంటలు, దొరువులు తవ్వి, నీరు ఇంకా వృధా కాకుండా చేయడానికి తలపెట్టిన పథకం అమలుకు అనుమతించాలని సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

ప్రధాన కాలువకు సిమెంటు పూతలేక పారుతున్న నీటిలో 40 శాతం భూమిలోకి ఇంకిపోతుండగా, కాలువ నీటిని కృష్ణా, ఖమ్మం జిల్లా ప్రాంతాలకు తీసుకెళ్లాలని చూస్తున్నారని ఈ ప్రయత్నాలను సహించేదిలేదని, రైతులు ఉద్యమం లేవదీస్తారని శాసన సభ్యుడు శ్రీ అక్కిరాజు వాసుదేవరావు హెచ్చరించారు. ఆయకట్టు ప్రాంతం అభివృద్ధి అనేది కేవలం ప్రచారమేనని, నిజానికి రైతులు ఇబ్బంది పడేదే ఎక్కువని మరో శాసన సభ్యుడు శ్రీ నిమ్మల రాములు అన్నారు. జగ్గయ్యపేట డివిజన్‌లో పనులు కాంట్రాక్టు ఇవ్వడంలో 80 లక్షల రూపాయల మేరకు కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు.

గోటేనేపల్లి మైనర్ పైప్ కాలువకింద పొలాలకు నీరు అందడం లేదని శాసనమండలి సభ్యుడు శ్రీ ఎన్. హిమవంతరావు పేర్కొన్నారు. ఎడమ కాలువకింద రెండు లక్షల ఎకరాలలో కూడా వరిపంట వేయలేదని, అధికార వివరాల. అవాస్తవమని శాసన సభ్యుడు శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు అన్నారు.

శాసన సభ్యులు శ్రీ ఏ. తిరుపురు, హుస్సేనయ్య, ప్రసాదరావు, నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.కె. అరోరా, ఆయకట్టుప్రాంత అభివృద్ధి మండలి కార్యదర్శి శ్రీ హాషిం అలీ ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు.

ఇందిరను పోటీ చేయకుండా చేస్తారా! షకధర్ మౌనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10:

మారుతి కమీషన్ నివేదిక ఆధారంగా ఇందిరాగాంధీపై నమోదైన కేసులన్నీ ఉపసంహరించుకోవడం ద్వారా ఇందిరాగాంధి అనర్హురాలని ప్రకటించాలనే జనతా (ఎస్) డిమాండ్‌పై వ్యాఖ్యానించటానికి ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ షకధర్ నిరాకరించారు.

జనతా (ఎస్) అధ్యక్షుడు శ్రీ రాజనారాయణ పై విధంగా డిమాండ్ చేశారు.

"నాకు అలాంటి రిజర్వేషన్లు ఏవీ అందలేదు. కరికపిమిటో నాకు తెలియదు అని అయన అన్నారు.

—:o:—

అగ్నిప్రమాదంలో అయిదుగురు సజీవదహనం

జబల్‌పూర్, సెప్టెంబరు 10:

సోమవారం ఉదయం ఇక్కడ జరిగిన ఒక ఘోర అగ్ని ప్రమాదంలో అయిదుగురు వ్యక్తులు సజీవంగా దహనమైనారు. వ్యాపార సంస్థలు ఉన్న రాజ్ గోకుల్‌దాస్ పారెల్ అనే భవనం మొదట భవనంలో ఈ అగ్ని ప్రమాదం సంభవించింది. మరణించిన వారిలో ఇద్దరు స్త్రీలు.

గాయపడినవారిని ఆస్పత్రిలో చేర్చారు. [illegible] గాయపడ్డారు. మృతులు దేహాలను భవనం శిథిలాలనుంచి వెలికి తీశారు. అగ్ని ప్రమాదానికి కారణం ఏమిటో తెలియరాలేదు.

అమ్మకు అధికారం ఉన్నా, లేకున్నా ఒకటే

హైదరాబాదు, సెప్టెంబరు 10:

"ఆమె మా ఇందిరమ్మ— అధికారంలో వుండనీ, కుదిరితే ఆమెపై మా ప్రేమాభిమానాలకు సంబంధించి అధికారం వున్నా ఒకటే— లేకున్నా ఒకటే" ఆవుసాల రాములు అనే ఒక పేద వ్యవసాయదారుడు అన్న మాటలిని.

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి గ్రామంలో మరి గాంధి ప్రసంగిస్తూ పేద దళిత వర్గాల ఎడల తనకు ప్రేమాభిమానాలు వున్నాయని ప్రకటించగానే అవిటివాడైన రాములులో ఉత్సాహం ఉరకలు వేసింది.

చేరువనే గల స్వగ్రామం నుండి ముసలి ఎద్దు బండిని ఎక్కి శ్రీమతి గాంధి సభకు వచ్చిన రాములు 1977 ఎన్నికలలో తాను, మరి అయిదుగురు ఇందిరమ్మ కాంగ్రెస్ కోసం పని చేశామనీ, అందు కాగ్రహించిన భూస్వాములు తన భూమిని దురాక్రమణ చేశారనీ, వ్యవహారం కోర్టుకు వెళ్ళిందనీ పి. టి. ఐ. విలేకరికి తెలియచేశాడు. పేదలకు ఇందిరమ్మలో నమ్మకం వుందనీ, అందువల్ల ఆమె అధికారంలోకి తప్పక తిరిగి రాగలదనీ తనకి విశ్వాసం.

కల్వకుర్తి సభకు దాదాపు 50 వేల మంది హాజరైనారు. మూడు రోజుల్లో శ్రీమతి గాంధి ఆంధ్రప్రదేశ్‌లోని ఆరుజిల్లాల్లో 800 కి.మీ. పర్యటించి అనేక సభలు ప్రసంగించారు. 25 లక్షల మంది దాకా ఈ సభల్లో పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా దేవరకొండలో ఎంబాడీలు శ్రీమతి గాంధికి ఎంబాడి దుస్తులు బహూకరించి సత్కరించారు. ఆమె విజయానికై ప్రార్థనలు జరుపుతూ ఆమె చుట్టూ నృత్యం చేస్తూ తిరిగారు.

రోడ్డు పక్కన గల ప్రతి గ్రామం వద్ద ప్రజలు శ్రీమతి గాంధిని సిలువ చేశారు. గ్రామంలోని ఆబాల వృద్ధులూ ఆమెకు ఎదురు వచ్చి స్వాగతం పలికారు.

నంద్యాలకు స్త్రీల కళాశాల మంజూరు

నంద్యాల, సెప్టెంబరు 10:

నంద్యాలకి స్త్రీలకు ఈ విద్యాసంవత్సరం నుండి జూనియర్ కళాశాల మంజూరు చేసినట్లు ప్రభుత్వం నుండి ఉత్తర్వు లందాయి.

డాంగేకు శ్రీమతిగాంధీ పరామర్శ

బొంబాయి, సెప్టెంబరు 10

కమ్యూనిస్టుపార్టీవారుకుడు శ్రీఎస్. ఎ. డాంగేను కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి గాంధి దాదర్‌లోని ఆయన నివాసానికివెళ్లి పరామర్శించారు.

కొంతకాలంగా తీవ్ర అస్వస్థతతో వున్న శ్రీ డాంగే, ఇటీవలిప్రసంగ మిత్రం మహారాష్ట్రలో గలవారం తిరిగి వచ్చారు. విమానాశ్రయం నుంచి నగరంలోనికి వస్తూ హాటాత్తుగా ఆయనను శ్రీమతిగాంధి సందర్శించారు.

లారీలు ఢీకొని ఐదుగురి మృతి

కావలి, సెప్టెంబరు 10:

ఇక్కడికి సమీపంలోని తెలు గామం వద్ద శనివారంనాడు గంధకం, ఆవుపేడలు తీసుకు వెళ్తున్న రెండు లారీలు ఢీ కొనడం వల్ల సంభవించిన అగ్నిప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు సజీవంగా దహనమయారు.

ఒక లారీ పూర్తిగా దహనమయింది. మరొక లారీ కూడా కొంత భాగం తగలబడింది. గాయపడిన వారిని కావలి ఆసుపత్రిలో చేర్చారు.

కేంద్రం ఉపేక్షపై ఇందిరవిమర్శ

(1వ పేజీ తరువాయి)

తెలుసు.

"తమిళనాడులో డి. ఎం. కె.తో పొత్తు పెట్టుకోవాలో, అన్నా డి. ఎం. కె.తో పొత్తు పెట్టుకోవాలో నేను ఇంకా తేల్చుకోలేదు. చైనా, భూటాన్‌పై దండయాత్రచేస్తుందని అనుకోను. ఎన్నికల వాయిదా చెయ్యడానికి ఏవో తంతులు చేస్తున్నారని ఢిల్లీలో కబుర్లు బాగానే ఉన్నవి. ఎన్నికలు సమీపిస్తున్నవని మీవార్తల ద్వారా వచ్చి [illegible] వారి ప్రవాహాన్ని గూర్చి నీకు వారికి గాలి. అది వగ్గుకులను బట్టి ఉంటుంది.

మూడో నేరారోపణ నివారణ గూర్చి "కేంద్ర న్యాయశాఖామంత్రి చెప్పిన వ్యాఖ్య అనవసరం. దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉన్నప్పుడే ప్రజాస్వామ్యం మనజాలుతుంది. జనతా ప్రభుత్వం పుట్టినప్పటి నుంచి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలే చేస్తూ వచ్చింది."

"ఆర్. ఎస్. ఎస్. చర్యలు మాకు సరి కుదవు. బీహారులో వారు బలపరనే ప్రభుత్వానికి అండగా ఉన్నామంటే అక్కడ ముఖ్యమంత్రి హరిజనుడు. పైగా కర్పూరీ ఠాకూర్ హయాంలో కులతత్వం పెరిగి శాంతి భద్రతలకు రక్షణ లేక మతకలహాలు గూడా ఎన్నో జరిగినవి అందువల్ల అతను రావడం మాకు ఇష్టం లేదు. అంతర్యుద్ధం నడిచినట్లే జరిగింది. అ[illegible] ప్రభుత్వాన్ని మేము గండ్లిగా [illegible] తప్పు చేస్తే ఎదిరిస్తాం. [illegible] సంప్రదింపు మంత్రులు లాజినామా [illegible]

"హవానా సమావేశంలో అవమానం. పాల్గొంది. ఢిల్లీ ఇది అనే విధానం లేదు. అ[illegible] క్రిందనే మనం ఎంతకా[illegible]

Phones : 37733-4.5.6.7.

"MAZDUR"

78-263 RSM IN.

Phone : 29767.

[illegible] గారాయణలు చాలా [illegible] సంగతి గూడా చివరకు ఏం చేస్తాడో మనం చెప్పలేము. అతని మనస్సు మార్చుకోవచ్చు. గాలి మాకు పూర్తి మద్దతు అని నేను అనలేదు. ఉత్తరాదిన జరిగిన ఎన్నికలలో హరిజనుల సంఘాలు, పంచాయితీ సంస్థలు— మాపార్టీ అభ్యర్థులు బాగా నెగ్గుతున్నారు. అయినా ఉత్తర ప్రదేశ్‌లో నాటిని ఆపారు. (ఆంధ్రప్రదేశ్‌లో గూడ అని ఒక విలేకరి అనగా హైకోర్టులో వ్యవహారం ఉన్నందువల్ల ఆగినవని ముఖ్యమంత్రి అందిచ్చారు.)

"అ. భా. కాంగ్రెసు సమావేశం జరిగాక మాపార్టీ ప్రణాళిక వెల్లడి చేస్తాము. పునాది బలంగా ఉంటేనే స్థిరమైన ప్రభుత్వం దేశానికి లాగుడు. స్థిరమైన ప్రభుత్వం ఏర్పడినప్పుడే దేశాభివృద్ధికి దోహదమైన విధానాలు రూపొందించవచ్చు. అల్ప సంఖ్యాకులకు ఆ ప్రభుత్వం ఎడ విశ్వాసం కలుగుతుంది. ప్రధాని శ్రీ చరన్ సింగ్ స్వాతంత్ర్య దినోత్సవ నాడు చేసిన ప్రసంగం దేశ దృక్పథాన్ని గాక, పార్టీ వర్గ దృక్పథంతో చేసినదిగా దూరదృష్టి కలవారు అలా మాట్లాడరు. శ్రీ మురార్జీ జనతాపార్టీ ప్రస్తావన చెయ్యగా శ్రీ చరన్ సింగ్ బి. ఎల్. డి. ప్రస్తావన చేశారు. నేనుగానీ, మాతండ్రిగారి దేశానికంతకూ సంబంధించిన వ్యక్తులు గూర్చే అటువంటి లోజన ప్రస్తావిస్తూ ఉండే పారము. అధికారంలో వారి ప్రసంగాలు దిగజారి పోయినవి. కల్లో విదేశీయుల జోక్యాన్ని గూర్చి అడుగుతున్నారు. అది ఎప్పుడూ ఉంది. అది ఏవిధంగానంటే వారి ప్రమేయం ఇక్కడ ఉండడంవల్ల అది పోగుంటుంది."

ప్రజలు ఎవరిని అభ్యర్థులను [illegible] ఎన్నికల ఆదరణం పరిశీలించి [illegible] గలవు."

కాంగ్రెస్ వాదుల సమైక్యతకు శ్రీమతి గాంధి పిలుపు

బొంబాయి, సెప్టెంబరు 10:

నిచ్చిన్నకరణక్తుల సవాలును ఎదుర్కొనడానికి పిలుగా కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేయడం కాంగ్రెస్‌వాదుల ప్రథమ బాధ్యత అని కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి గాంధి అన్నారు.

కాంగ్రెస్ (ఐ)లో చేరడానికి నిర్ణయించుకున్న మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులకు ఆమె స్వాగతం పలికారు. శ్రీమతి గాంధి నగరంలోని షణ్ముఖానంద హాల్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సభలో ప్రసంగించారు. షణ్ముఖానందహాల్ సభికులతో కిక్కిరిసి పోయింది.

కాంగ్రెస్ (ఐ), కాంగ్రెస్ (స్వర్ణజ్) మధ్య సైద్ధాంతిక ఒకే తేడా బిన్నత్వం మధ్య వచ్చే తగాదా వంటిదని శ్రీమతి గాంధి అభివర్ణించారు. ఈ విభేదాలు మర్చిపోవాలని ఆమె కోరారు.

కాంగ్రెస్‌లోని వివిధవర్గాల వారిని ఒకే వేదికపైకి తెచ్చేందుకు పలు ప్రయత్నాలు జరిగాయని, అయితే ఇవి విఫలం కావడానికి తమ పక్ష బాధ్యత ఏమీలేదని ఆమె అన్నారు. ఇక ఇప్పుడు నాయకులు, కార్యకర్తలు ఒకే పతాకం క్రిందకు వచ్చారు కాబట్టి— ప్రజాస్వామ్య పటిష్ఠత, దేశ సమైక్యత లక్ష్యాల సాధనకు సిద్ధం కావాలని శ్రీమతి గాంధి పిలుపు ఇచ్చారు.

"ప్రజా స్వామ్యం పరిఢవిల్లితే దేశం విచ్ఛిన్న నుపుతుంది. అప్పుడు దారిద్ర్యం ఎలా తొలగిపోగలదు? సుస్థిరత ఎలా సాధించగలరు?" అని ఆమె ప్రశ్నించారు.

1969 సం. లో 1978 సం. లో కాంగ్రెస్ పార్టీ చరిత్ర గురించి శ్రీమతిగాంధి తమ ప్రసంగంలో ప్రస్తావిస్తూ, తమను సమర్థించిన పక్షమే నిజమైన కాంగ్రెస్ అనిఅన్నారు. "కాంగ్రెస్‌కుదూరమై నవనంతదాదా పాటిల్, యస్. యం. జోషీ, యస్ కె. పాటిల్ వంటి నాయకులు నేడు తిరిగి కాంగ్రెస్ పతాకం క్రింద ఐక్యమైనారు. కాంగ్రెస్‌ను విచ్ఛిన్నం చేయడం సాధ్యం కాదని ఈ పరిణామం నిరూపిస్తున్నది" అని శ్రీమతి గాంధి వ్యాఖ్యానించారు.

శ్రీమతి గాంధి నేదికపైకి రాగానే హాలులో కరతాళ ధ్వనులు మిన్ను ముట్టాయి. "ఇందిరా గాంధీకి జై" "దేశానికి నేత ఇందిరా గాంధి" నినాదాలు హాలులో ప్రతిధ్వనించాయి.

3,500 మంది ఆసీనులు కావడానికి సౌకర్యం ఉన్న షణ్ముఖానంద హాలులో సభికులలో విండి పోవడమే గాక, హాలువెలుపల నలవడమల్లోనుమెట్లపై జనంకిటకిటలాడారు.

వేదికపై ఆసీనులైన ప్రముఖులలో శ్రీయుతులు యస్ కె. పాటిల్, వసంతరావ్ నాయక్, విద్వాన్ హరీన్, డి ఎస్. దేశాయ్, డాక్టర్ రఫీక్ జాకారియా, వసంతరావ్ బి. పాటిల్, యస్. ఎం. జోషీ, యస్. బి. చవాన్ ప్రభృతులు ఉన్నారు.

శ్రీ వసంతదాదా పాటిల్ మాట్లాడుతూ ఎటి. పరులుకాకుండా తాము కాంగ్రెస్(ఐ)లో చేరుతున్నామని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఆమెకు మద్దతు ఇచ్చేందుకే ఈ చర్య కైకొన్నామని అన్నారు.

శ్రీ వసంతదాదాపాటిల్, శ్రీ శ. వి. పి. నాయక్ నాయకత్వం క్రింద కాంగ్రెస్ బృందాలు ప్రయత్నాలు జరిగాయని కాని అవి విఫలమైనాయని శ్రీ జోషీ అన్నారు. ఉపప్రధాని శ్రీ వై. బి. చవాన్ రెండు నాల్కలతో మాట్లాడుతున్నారని, ఢిల్లీలో నెహ్రూ దాన్తి, ముంబాయిలో మాట్లాడుతున్నారని శ్రీ జోషీ అన్నారు. ఆయన ఆరోపించారు.

బొంబాయిలో శ్రీమతి గాంధికి ఘనస్వాగతం

బొంబాయి, సెప్టెంబరు 10:

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడికి పర్యటనపుడు ఘన స్వాగతం లభించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు విమానాశ్రయంలో గుమిగూడి జయజయధ్వానాలతో స్వాగతం చెప్పారు.

శ్రీమతి గాంధి నేడిక్కడికి వచ్చారు.

ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు శ్రీ వసంతదాదా పాటిల్, శ్రీ ఎస్.బి.చవాన్‌లు, డా. రఫీక్ జకరయ్య, శ్రీయుతులు ఎస్. ఎం. జోషీ, ఎస్. కె. పాటిల్, భావుశంకర్ యాగ్నిక్, ఇద్దరు బొంబాయి మాజీమేయర్లు, ఆర్. ఎస్. కులకర్ణి, ముకలీ దేవ్‌రా శ్రీమతి గాంధికి స్వాగతం ఇచ్చిన వారిలో వున్నారు. వీరంతా ఈ మధ్యనే కాంగ్రెస్ నుంచి తప్పుకుని, ఇందిరా కాంగ్రెస్‌లో చేరారు.

సంజయ్ పురిలో వందమంది యూత్‌కాంగ్రెస్‌వర్కర్లు అరెస్ట్

డెహ్రాడూన్, సెప్టెంబరు 10:

శ్రీసంజయ్ గాంధిని, దాదాపు పురిలో వందమంది యువజన కాంగ్రెస్ వర్కర్లనూ అరెస్ట్ చేశారు.

రాష్ట్రీయ సాయుధ పోలీస్ దళానికి, యువజన కాంగ్రెస్ వర్కర్లకూ మధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా ఈ అరెస్ట్‌లు జరిగాయి

ఒ. ఎస్. జి. పి. మారుతి రోడ్డురోలర్ తనుపై పాక్షం యివ్వటానికి శ్రీసంజయ్ గాంధి అవిధి నిరోధక వ్యవహారాల జడ్జి శ్రీ పి. కె. అగర్వాల్ కోర్టు హాలులో ప్రవేశించిన వెంటనే ఈ సంఘర్షణలు జరిగాయి

నినాదాలు చేస్తూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కోర్టు హాలులో ప్రవేశించి నోకతో పాటు అక్కడున్న సామగ్రిని, కోర్టు గదిని, ఆసీనులైనవారి తాలాలను చించివేయడంతో కేసువిచారణ కార్యక్రమం మధ్యలో నే ఆగిపోయి వుండింది.

శ్రీసంజయ్ గాంధి అతిరుపాతవ్యక్తి కల వారితో మాట్లాడుతూ శాంతి భద్రతలగా నినాదాలు చేస్తున్న యువజన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు గుండెలపై లాఠీలతో పోటారనే, నిష్కారణంగా జరిగిన అరెస్టు వల్లనే గొడవ ప్రారంభమైనదని అన్నారు.

పోలీసులు టైఫిల్ బట్‌లతో కమ్మినందున, దామన్ అనేవ్యక్తికి విలేకరికి వెన్నుమీదా, పడిపోతేమీనా, దెబ్బలు తగిలాయి. అయినప్పటికీ పోస్టుబాక్సు తీసుకు వెళ్లారు.

శ్రీ సంజయ్ గాంధి న్యాయవాది శ్రీభరత్ గుప్తా పిత్రలోకు హిందూ మహాసభ యకుడు శ్రీ బాబూరాం గుప్తాకు కూడా గట్టిగా తగిలినట్లు కూడా తెలిసిందని వీరు ఆరోపించారు.

రైఫిల్‌బట్ వల్ల దెబ్బలు తగిలాయి. విలేకరిని గుంపులో గుర్తించక పోవడం వల్ల ఆయనను కొట్టడం జరిగిందనీ,అందుకు చింతిస్తున్నామనీ, పోలీసు ప్రధానాధికారి శ్రీ సత్‌పతి అవిలేఖరి క్షమించేస్తున్న పత్రికా యాజమాన్యానికి క్షమార్పణ చెప్పుకున్నారు.

రాళ్ళుతగిలి గాయపడిన అనేకమంది పోలీసులను హాస్పిటల్లో చేర్చారు.

ముఖ్యమంత్రిపై జనతా నాయకుల ఆరోపణ

విశాఖపట్నం, సెప్టెంబరు 10:

రాష్ట్ర ముఖ్యమంత్రి డా. ఎం. చెన్నారెడ్డి పరిశ్రమికుల నుంచి బలవంతంగా ఎన్నికల నిధులు వసూలు చేస్తున్నారని విశాఖ జిల్లాకు చెందిన ముగ్గురు జనతా నాయకులు ఆరోపించారు.

శాసనసభ్యుడు శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ పి. వి. చలపతిరావు, విశాఖజిల్లా జనతాపార్టీ కార్యదర్శి శ్రీ కె. ఎస్. ఏ. ఎస్. రాజు ఒక సంయుక్త ప్రకటనలో కాంట్రాక్టర్ల నుంచి, అధికారుల నుంచి లంచాలు వసూలు చేయడానికి తుపాను, దుర్భిక్షం కూడా ముఖ్యమంత్రికి కలిసి వచ్చాయని వ్యాఖ్యానించారు.

రోడ్లు, డ్రైయిన్లు, ఇళ్ళ నిర్మాణానికి ఇచ్చే టెండర్లపై రెండువందల శాతంవసూలు చేయవలసిందిగా ముఖ్యమంత్రి మునిసిపల్ కమిషనర్లకు, స్పెషల్ ఆఫీసర్లకు, పట్టణాభివృద్ధి సంస్థల అధ్యక్షులకు ఆదేశాలు ఇచ్చినట్లు కూడా తెలిసిందని వీరు ఆరోపించారు.

హాస్టళ్ల వ్యవహారం: పికెటింగ్ జరిపిన విద్యార్థుల అరెస్ట్

హైదరాబాదు, సెప్టెంబరు 10:

సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరేట్ వద్ద పికెటింగ్ జరిపిన 54 మంది విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమన్వయ సంఘం ప్రతినిధులు తెలియజేశారు.

అరెస్టయిన వారిలో 11 మంది బాలికలు కూడా వున్నారు.

సోమవారం ఉదయం జరిగిన ఈ పికెటింగ్‌లో 100 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

